# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 20 9 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | బుధవారం 22 అక్టోబర్ 2025








## శాంతిభద్రతలు ఉంటేనే
# పెట్టుబడులు సాధ్యం

**పోలీసుల గౌరవం పెంచుతాం.. సంక్షేమం భాద్యత తీసుకుంటాం**

**రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయాలి**

**పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

**అమరావతి**

రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్ కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. వాటిని సంరక్షించటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్ కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతో పాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం - మిగతా3లో



### అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్

- ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారు
- అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారు
- దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించాం.. అందువల్లే ఇది సాధ్యమైంది



### వచ్చే ఏడాది నాటికి మావోయిజం అంతం

- వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తాం
- భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయి
- ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడి



### ఎన్డీఏ గెలిస్తే.. బిహార్ సీఎం ఎవరు?

- “నితీష్ మా ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తారు
- ఎన్డీఏ కూటమిలోని భాగస్వామ్య పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు ముందుగా తమ తమ పార్టీ నాయకులను ఎన్నుకుంటారు
- తర్వాత వారు కలిసి కూర్చుని తదుపరి ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలో నిర్ణయిస్తారు

## నిందితులకు కఠినంగా
# శిక్షపడాలి



**లక్ష్మీ నాయుడి కుటుంబానికి పరిహారం**

**నగదుతో పాటు పొలం ఇవ్వాలని నిర్ణయం**

**బాధితుడి పిల్లల చదువుకూ దన్ను**

**శాంతి భద్రతల సమీక్షలో ప్రకటించిన సీఎం చంద్రబాబు**

**అమరావతి**

నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన లక్ష్మీ నాయుడు హత్యను సీఎం చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. సీఎం చంద్రబాబుతో మంత్రులు అనిత, నారాయణ, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఈ ఘటన అమానుషం, అమానవీయం అన్న ముఖ్యమంత్రి - మిగతా3లో



## రాష్ట్రంలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు

**ఏడాదిలో కిడ్నీ రోగుల ఉచిత డయాలసిస్‌కు పెట్టిన ఖర్చు రూ. 164 కోట్లు**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**అమరావతి**

కిడ్నీ రోగులకు ఉపశమనం కలిగించేలా రాష్ట్రంలో అదనంగా 7 కొత్త డయాలసిస్ (రక్త శుద్ధి) కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్లు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారంనాడు జారీ చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్.కోట, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు ఏరియా ఆసుపత్రుల్లో, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, ఎస్పీఎస్ఆర్ జిల్లా వెంకటగిరి, బాపట్ల జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్‌సీ అనువత్రుల్లో - మిగతా3లో



### రేపు, మర్నాడు భారీ వర్షాలు

**అమరావతి**

నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకతమైన అల్పపీడనం అదే ప్రాంతంలో తీవ్ర అల్పపీడనంగా బలపడిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది పశ్చిమ%-%వాయువ్య దిశగా కదులుతూ రేపు మధ్యాహ్నానికి ఉత్తర తమిళనాడు మరియు దక్షిణకోస్తాంధ్ర తీరాలకు ఆనుకుని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా రూపాంతరం చెందుతుందన్నారు. ఆ తదుపరి 24 గంటల్లో మరింత బలపడేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. శనివారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు.

# భీమవరంలో పేకాట

- నివేదిక ఇవ్వాలని డీజీపీని కోరిన డీజీపీని నివేదిక కోరిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- డిఎస్పీ శ్రీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో మాట్లాడిన పవన్ కళ్యాణ్



**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ లో జూదం ఆడటం, జూద కేంద్రాలు నిర్వహించడం, ప్రోత్సహించడం నేరం. ఆన్లైన్ లేదా ఆఫ్ లైన్ లో వీటిని నిర్వహించినా, ఆడినా ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ %-% 1974 ప్రకారం శిక్షార్హులు అవుతారు అని చట్టం చెబుతోంది. రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా జూద కేంద్రాలు సాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. పేకాట క్లబ్బుల నిర్వహణపై ఆ ఫిర్యాదుల్లో తెలిపారు. కొందరు పెద్దలు పేకాట కేంద్రాలను నిర్వహిస్తూ, నెలవారి మామూళ్లను అధికారులకు అందజేస్తున్నారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై నిజానిజాలు తెలుసుకునేందుకు, పోలీసు అధికారులకు దీనిపై ఉన్న సమాచారం తెలుసుకునేందుకు ఉప - మిగతా3లో

# అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్

**న్యూఢిల్లీ :** భారతదేశం.. ఆపరేషన్ సిందూర్ ద్వారా ధర్మాన్ని పాటించడమే కాకుండా ప్రతీకారం సైతం తీర్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత జరుగుతున్న రెండో దీపావళి వేడుకలు ఇవి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారని.. అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారని చెప్పారు. అందుకు ఈ ఏడాది మేలో జరిగిన ఆపరేషన్ సిందూరు ద్వారా ఇది నిరూపితమైందని ప్రధాని మోదీ వివరించారు. అదీకాక ఈ దీపావళి వేళ దేశంలోని మారుమూల జిల్లాల్లో సైతం దీపాలు వెలిగించి పండగ చేసుకున్నారని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించామని.. అందువల్లే ఇది సాధ్యమైందని వివరించారు. చాలా మంది మాజీ తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసి.. రాజ్యాంగంపై నమ్మకంతో అభివృద్ధికి దోహదపడుతున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఒక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.



# వచ్చే ఏడాది నాటికి మావోయిజం అంతం

**న్యూఢిల్లీ :** దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది" అని ఆయన అన్నారు.ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. "గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా రూపాంతరం చెందుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునికీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.





# ఎన్డీఏ గెలిస్తే.. బిహార్ సీఎం ఎవరు?

బిహార్ శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతోంది. మొదటి దశ పోలింగ్‌కు సరిగ్గా 15 రోజుల సమయం మాత్రమే ఉంది. ప్రధాన కూటములు ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ గెలుపు వ్యూహాల్లో మునిగితేలుతున్నాయి. ఒకవేళ ఎన్డీఏ గెలిస్తే ముఖ్యమంత్రి పీఠం ఎవరు అధిష్టిస్తారనే అనుమానం తాజాగా మొదలయింది. బిహార్‌కు అత్యధిక కాలం సీఎంగా సేవలు అందించిన 74 ఏళ్ల నితీశ్ కుమార్‌కు మరో చాన్స్ ఉంటుందా, లేదా అనే చర్చ నడుస్తోంది. నితీశ్ మద్దతుదారులు మాత్రం ఆయనే మళ్లీ సీఎం అంటూ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. తాజా ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిస్తే, ఎవరు సీఎం అవుతారనే దానిపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో నితీశ్ భవితవ్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక టీవీ షోలో అమిత్ షా మాట్లాడుతూ.. "నితీష్ మా ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తారు. ఎన్డీఏ కూటమిలోని భాగస్వామ్య పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు ముందుగా తమ తమ పార్టీ నాయకులను ఎన్నుకుంటారు. తర్వాత వారు కలిసి కూర్చుని తదుపరి ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలో నిర్ణయిస్తారు" అని అన్నారు.

**నితీశ్‌కు బీజేపీ ధోకా**

అమిత్ షా వ్యాఖ్యలను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకున్నాయి. నితీశ్ కుమార్‌కు బీజేపీ ధోకా ఇవ్వడం ఖాయమన్నట్టుగా ప్రచారం మొదలు పెట్టాయి. నితీశ్ మరోసారి సీఎం కాలేరని అమిత్ షా స్పష్టంగా చెప్పారని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ లో ఓ వీడియో పోస్ట్ చేసింది. కాంగ్రెస్ మాటలను నమ్మవద్దని ఎక్స్‌లో బీజేపీ వీడియో షేర్ చేసింది. అమిత్ షా మాటలను కాంగ్రెస్ పార్టీ వక్రీకరించిందని, స్వప్రయోజనాల కోసం బిహార్ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని కమలనాథులు కౌంటర్ ఇచ్చారు.



**షాకు చిరాగ్ మద్దతు!**

అమిత్ షాకు మద్దతుగా బీజేపీ కీలక మిత్రుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తోంది. "ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిని ఎన్నుకునే సాధారణ ప్రక్రియ గురించి అమిత్ షా ప్రస్తావిం చారు. ఐదు పార్టీలతో కూడిన మా కూటమిలో గెలిచిన ఎమ్మెల్యేలు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ ప్రక్రియను గౌరవించాలి" అని అన్నారు. కాగా, సీట్ల పంపిణీ వ్యవహారంలో చిరాగ్ గట్టిగా పట్టుబట్టి లోక్ జన్ శక్తి పార్టీకి 29 సీట్లు సాధించుకున్న సంగతి తెలిసిందే.

**ముందే ప్రకటించాలి**

హిందుస్తానీ అవామ్ మోర్చా వ్యవస్థాపక అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ మాత్రం భిన్నంగా మాట్లాడారు. కూటమిలో క్లారిటీ, యునిటీ కోసం ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నికలకు ముందే ప్రకటించాలన్నారు. ఎన్డీఏ ముఖ్యమంత్రి నితీశ్ కుమారే అంటూ రాష్ట్రీయ లోక్‌మంచ్ ?? జాతీయ అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా ప్రకటించారు. నితీశ్ నాయకత్వంలో ఎన్నికల్లో గెలుస్తామని, మళ్లీ అధికారంలోకి వస్తామని మీడియాతో అన్నారు.

**పీకే జోస్యం ఫలిస్తుందా?**

నితీశ్ కుమార్‌కు ఈసారి అధికార యోగం లేదని జన్ సురాజ్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చెబుతూ వస్తున్నారు. జేడీయూకి పరాభవం తప్పదని, 25 సీట్లు కూడా రావని ఆయన అంటున్నారు. శారీరకంగా అలసిపోయి, మానసికంగా బలహీనపడిన నితీశ్ కుమార్ రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించలేరని పేర్కొన్నారు. జేడీయూ సంప్రదాయ ఓట్లకు జన్ సురాజ్ పార్టీ గండి కొడుతుందని ప్రశాంత్ కిశోర్ అంచనా వేస్తున్నారు.

**నల్లేరు మీద నడక కాదు**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీఏ ఫేస్‌గా నితీశ్ కుమార్ ప్రస్తుతం ఉన్నప్పటికీ తర్వాత పరిస్థితుల గురించి అమిత్ షా సూచనప్రాయంగా వెల్లడించడంతో చర్చ మొదలైంది. ఒకవేళ ఎన్డీఏ కూటమి మెజారిటీ స్థానాలు సాధించి, జేడీయూకు తక్కువ సీట్లు వస్తే నితీశ్‌కు సీఎం పదవి కట్టబెడతారా, లేదా అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నవంబర్ 14న వెలువడే ఎన్నికల ఫలితాలపై నితీశ్ భవితవ్యం ఆధారపడి ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# ఈ పండుగ సీజన్‌లో రికార్డు అమ్మకాలు..
# చరిత్ర సృష్టించిన భారత రిటైల్ మార్కెట్

**న్యూఢిల్లీ :** ఈ ఏడాది దసరా, దీపావళి పండగ సీజన్‌లో భారత రిటైల్ మార్కెట్ సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశవ్యాప్తంగా వస్తువులు, సేవల రూపంలో కలిపి ఏకంగా రూ.6 లక్షల కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దేశ రిటైల్ చరిత్రలోనే ఒక పండగ సీజన్‌లో ఈ స్థాయిలో టర్నోవర్ నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) పరిశోధన విభాగమైన సీఏఐటీ రీసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ మంగళవారం ఈ వివరాలను విడుదల చేసింది. ఈ ఏడాది నవరాత్రుల నుంచి దీపావళి వరకు జరి గిన మొత్తం వ్యాపారం సుమారు రూ.6.05 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వస్తువుల అమ్మకాలు రూ.5.40 లక్షల కోట్లు కాగా, సేవల రంగంలో మరో రూ.65,000 కోట్ల వ్యాపారం జరిగింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.4.25 లక్షల కోట్ల అమ్మకాలతో పోలిస్తే ఇది ఏకంగా 25 శాతం అధికం.పలు కీలక వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం ఈ భారీ అమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. స్వీట్లు, గృహాలంకరణ వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, పాదరక్షలు వంటి వాటిపై పన్నుల భారం తగ్గడంతో ధరలు అందుబాటులోకి వచ్చాయని, వినియోగదారుల నుంచి కొనుగోలు శక్తి పెరిగిందని సర్వేలో తేలింది. జీఎస్టీ తగ్గింపు వల్లే తమ అమ్మకాలు పెరిగాయని సర్వేలో పాల్గొన్న 72 శాతం మంది వ్యాపారులు అభిప్రాయపడ్డారు.పండగ సీజన్ సృష్టించిన ఈ జోష్‌తో లాజిస్టిక్స్, రవాణా, ప్యాకేజింగ్, డెలివరీ వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక, మొత్తం అమ్మకాల్లో దాదాపు 85 శాతం వాటా రిటైల్ మార్కెట్ ద్వారానే జరగడం విశేషం. గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల నుంచి కూడా కొనుగోళ్ల మద్దతు లభించింది. మొత్తం అమ్మకాల్లో ఈ ప్రాంతాల వాటా 28 శాతంగా ఉంది."ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయక త్వంలో ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో 2025 దీపావళి ఒక మైలురాయిగా నిలిచింది" అని సీఏఐటీ ఒక ప్రకటనలో పేర్కొంది. సంప్రదాయం, సాంకేతికత, భారతీయ వాణిజ్యంపై నమ్మకానికి ఈ విజయం ప్రతీక అని వ్యాఖ్యానించింది.



## మల్లోజలకు వార్నింగ్

**న్యూఢిల్లీ :** ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలకు మావోయిస్టు పార్టీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. వారిని క్షమించేది లేదని, కఠినంగా శిక్షించి తీరుతామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో, ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 24న దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిస్తూ మరో ప్రకటన విడుదల చేసింది.ఈ మేరకు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరిట ఓ లేఖ విడుదలైంది. పార్టీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేణుగోపాల్, ఆశన్నలు తీవ్రమైన నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని ఆ లేఖలో ఆరోపించారు. "విప్లవోద్యమానికి ద్రోహం చేసిన మల్లోజుల, ఆశన్నలకు అమరుల సాక్షిగా శిక్ష తప్పదని శపథం చేస్తున్నాం. వారి చర్యలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది" అని లేఖలో పేర్కొన్నారు. ఈ కుట్ర 'ఆపరేషన్ కగార్'తో మొదలైందని వారు ఆరోపించారు. మరోవైపు, మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో మరో లేఖ విడుదలైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 'ఆపరేషన్ కగార్' పేరుతో యుద్ధం చేస్తున్నాయని, మావోయిస్టులను హత్య చేస్తున్నాయని ఆ లేఖలో విమర్శించారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా ఈ నెల 23 వరకు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని, 24వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయా లని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## వారంలోగా ఆ పని పూర్తిచేయండి..
## అధికారులకు కర్ణాటక సీఎం ఆదేశాలు



బెంగళూరులో రోడ్ల దుస్థితి గురించి, ట్రాఫిక్ సమస్యల గురించి కొంతకాలంగా కర్ణాటక సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు ఈ సమస్యలను లేవనెత్తారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల లోగా బెంగళూరు రోడ్లపై ఉన్న అన్ని గుంతలను పూడ్చేయాలని సీఎం ఆదేశించారు. నగరంలోని ఐదు కార్పొరేషన్ల పరిధిలోని గుంతల మరమ్మతులకు అక్టోబర్ 31 వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో వైట్ టాపింగ్ సహా రోడ్ల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు రోడ్ల సమస్యలపై గ్రేటర్ బెంగళూరు అథారిటీ చీఫ్ కమిషనర్ మహేశ్వర్ రావు, ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ తుషార్ గిరినాథ్ సహా తదితర అధికారులతో చర్చించినట్లు సీఎం తెలిపారు. అయితే ఈ ఏడాది ఎక్కువ వర్షాలు పడడంవల్ల రోడ్లపై పడిన గుంతలను పూడ్చడం ఆలస్యమయ్యిందని పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులు కొనసాగుతున్నాయని, వైట్ టాపింగ్ చేయడంవల్ల రోడ్లు 25 నుంచి 30 ఏళ్లపాటు మన్నికగా ఉంటున్నాయని తెలిపారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మ కేసు..
## కన్సల్టెంట్‌గా అడ్వొకేట్ ఉమేష్ సాల్వే

**న్యూఢిల్లీ:** జస్టిస్ యశ్వంత్ వర్మ నోట్ల కట్టల వివాదంలో భాగంగా ఆ కేసును విచారించే జడ్జిల కమిటీకి సహాయం చేయడానికి న్యాయవాది కరణ్ ఉమేష్ సాల్వే కన్సల్టెంట్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. ఉమేష్ సాల్వేని కన్సల్టెంట్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జస్టిస్ వర్మపై అభిశంసన ప్రక్రియలను ప్రారంభించడానికి లోక్‌సభలో మద్దతు ఇచ్చిన తీర్మానం తర్వాత ఈ కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా తాజాగా సదర కమిటీకి న్యాయ సహాయం అందించడానికి కరణ్ ఉమేష్ సాల్వేని కన్సల్టెంట్‌గా నియమించారు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా. జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించాలన్న ప్రతిపాదనపై ఆగస్టు నెలలో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో 146 మంది ఎంపీలు సంతకాలు చేశారు. దీనిలో భాగంగా ముగ్గురు సభ్యులతో కూడిన జడ్జిల ప్యానల్‌ను నియమించగా, తాజాగా కరణ్ ఉమేవ్ సాల్వేని కన్సల్టెంట్‌గా నియమించారు. ఈ కమిటీలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మదన్ మోహన్ శ్రీవాస్తవ్, సీనియర్ న్యాయవాది బి.వి. ఆచార్యలు సభ్యులుగా ఉన్నారు.



## విభేదాల వేళ సీఎం,
## డిప్యూటీ సీఎంను కలిసిన కిరణ్ మజుందార్



**బెంగళూరు:** మెట్రోపాలిటన్ సిటీ బెంగళూరులో రోడ్ల దుస్థితిపై ఇటీవల కాలంలో కర్ణాటకలో రాజకీయ దుమారం రేగింది. బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య మాటల యుద్ధం కూడా చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకేను కిరణ్ మజుందార్ మంగళవారం ఉదయం వారి నివాసాలకు వెళ్లి కలుసుకున్నారు. తమ మేనల్లుడి వివాహానికి హాజరు కావాల్సిందిగా ఉభయులనూ ఆహ్వానించినట్టు తెలిసింది. కాగా, తమ మధ్య సమావేశంపై డీకే సామాజిక మాధ్యమం ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బెంగళూరు పురోగతి, సృజనాత్మక, రాష్ట్ర అభివృద్ధి మార్గాలపై తాము చర్చించినట్టు ఆయన తెలిపారు.

మాటల యుద్ధం

కొద్ది రోజులుగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై కిరణ్ మజుందార్, డీకే శివకుమార్ మధ్య మాటల యుద్ధం సాగుతూ వచ్చింది. బెంగళూరు రోడ్లు, చెత్తతో తాను ఇబ్బందులు పడినట్టు ఒక విదేశీ విజిటర్ చేసిన వ్యాఖ్యలపై మజుందార్ స్పందించడం చర్చనీయాంశమైంది. సవాళ్లను ఎదుర్కొనేందుకు తాము సిద్ధమేనని, అయితే కొందరు వ్యక్తిగత ఎజెండాతో మాట్లాడుతున్నారని డీకే విమర్శలు గుప్పించారు. బీజేపీ హయాంలో ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. అయితే బీజేపీ హయాంలో కూడా తాము ఇదే ప్రశ్న వేసినట్టు మజుందార్ ఆ తర్వాత వివరణ ఇచ్చారు.

# యాక్టివ్ అయిన కేడర్

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ పార్టీకి కేవలం పదహారు నెలల్లోనూ ఆంధ్రప్రదేశ్ లో కొంత ఊపు కనిపిస్తుందని ఆ పార్టీ నేతలు అంచనా వేసుకుంటున్నారు. అందుకే ఇన్నాళ్లూ బయటకు రాని వారు కూడా ఇప్పుడు వైసీపీకి వచ్చే క్రేజ్ ను చూసి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. ఇప్పటి వరకూ వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారం వస్తుందో రాదో అన్న అనుమానంతో ఇంటి గడప దాటని నేతలు కూడా నేడు బయటకు వచ్చి అధికార పార్టీ పై విమర్శలు చేస్తున్నారు. జనం నాడి కొంత తెలియడంతో వారి మనసులు కూడా మారాయంటున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన పదిహేను నెలల నుంచి కనిపించని నేతలు నేడు బయటకు రావడంతో పాటు వైసీపీ ఇచ్చిన కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు.అదే సమయంలో మీడియా సమావేశాలు కూడా పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ గుడివాడ అమర్ నాథ్, పేర్ని నాని, జోగి రమేష్, ఆర్కే రోజా, విడదల రజనీ, బొత్స సత్యనారాయణ వంటి నేతలు మాత్రమే మీడియాలో అధికార పార్టీపై విమర్శలు చేయడానికి ముందుండే వారు. కానీ దూరంగా ఉండే ధర్మాన ప్రసాదరావు వంటి నేతలు కూడా బయటకు వస్తున్నారంటే పార్టీకి కొంత హైప్ కనపడుతుందన్న భావన నేతల్లో వ్యక్తమవుతుంది. కేవలం పదహారు నెలల్లోనే వైసీపీ నేతలు ఇంత యాక్టివ్ అయితే రానున్న కాలంలో మరింతగా బయటకు వచ్చి ప్రజల్లోకి వెళతారన్న అంచనాలో కేంద్ర పార్టీ కార్యాలయం కూడా ఉందన్నది వాస్తవం.ముఖ్యంగా జగన్ పర్యటనలకు జనం నుంచి మంచి స్పందన రావడంతో పాటు



క్యాడర్ కూడా భయం లేకుండా వచ్చి పాల్గొనడంతో ఈ మార్పునకు కారణమని అంటున్నారు. అనేక అంశాలు వైసీపీకి ప్లస్ గా మారాయన్న లెక్కలు వేసుకుంటున్నారు. ప్రధానంగా గుంటూరు మిర్చి రైతులు, పొదిలి పొగాకు రైతులు, బంగారుపాళ్యంలో చిత్తూరు మామిడి రైతుల కోసం వెళ్లిన పర్యటనతో పాటు పల్నాడు పర్యటన, తాజాగా ఉత్తరాంధ్ర పర్యటన కూడా సక్సెస్ కావడంతో ఒక్కొక్కరుగా నేతలు బయటకు వస్తున్నారు. దీంతో పాటు మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ అంశంతో పాటు కల్తీ మద్యం ఘటన కూడా తమకు అనుకూలంగా మారుతుందని అంచనా వేసుకుని మరీ నేతలు బయటకు వస్తున్నారని వైసీపీ కీలక నేత ఒకరు చెప్పారు. మొత్తం మీద రానున్న రోజుల్లో వైసీపీ నేతలు ఇక జనం బాట పట్టే అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## పీడీఎస్ బియ్యం కనిపెట్టేలా

# మొబైల్ టెస్టింగ్ కిట్స్

**కాకినాడ :** పీడీఎస్ బియ్యం మాఫియా అనగానే కాకినాడ పేరు ఠక్కున గుర్తుకు వస్తుంది.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అంతటిస్థాయి వివాదం కాకినాడ చుట్టూ ముసురుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పద్ధతిలో సేకరించిన పేదల బియ్యాన్ని చివరకు కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి అక్రమ సొమ్మును ఆర్జిస్తున్నారన్న ఆరోపణలపై ఎన్నికలకు ముందు నుంచి పెద్ద దుమారమే రేగింది.. ఈనేపథ్యంలోనే ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీడీఎస్ బియ్యం మాఫియా అంతుచూస్తామని కూడా వాగ్ధానాలు చేశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆదిశగా చర్యలు ప్రారంభించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటకు వచ్చి నేరుగా పోర్టుకు వెళ్లారు.. అక్కడ అక్రమంగా ఎగుమతి అవుతున్న పీడీఎస్ బియ్యం ను టన్నుల కొద్దీ గుర్తించి సీజ్ చేయించారు.. ఆతరువాత ఏపీ సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కూడా మరో రెండు సార్లు కాకినాడ పోర్టులో విస్తృతంగా తనిఖీలుచేసి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సీజ్ చేయించారు.. కానీ చాలా వరకు అవి పీడీఎస్ బియ్యం అని నిరూపించలేని పరస్థితి తెలెత్తింది.. ఇదిలా ఉంటే కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టులకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేక విధివిధానాలు రూపొందించినప్పటికీ అవికూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి.. కానీ యధారాజా తథా ప్రజా అన్న చందంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అనే నియంత్రణ కాలేని పరిస్థితి కనిపిస్తోంది..గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియంత్రణ కాలేని పరిస్తితి కనిపిస్తోంది.. రేషన్ మాఫియాలో చాలా మంది పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి..ముఖ్యంగా తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతుందని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు సైతం చేతులెత్తేసిన పరిస్తితి కనిపించింది.. ఈ పరిస్థితుల



నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు మంచి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లయ్యింది.. రేషన్ బియ్యం పట్టుకున్నా, అవి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం అని అనుమానాలున్నా పీడీఎస్ బియ్యం అని రూడీ చేయడానికి టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఒక మొబైల్ కిట్‌ను రూపకల్పన చేయించి పంపిణీకు సిద్ధం చేసింది. మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ రేషన్ బియ్యం లో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న పోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి. వెంటనే అది అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం అని అర్ధం క్లియర్‌కట్‌గా అర్ధం అవుతుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 700 కిట్లు, 33 మంది అదనపు సిబ్బందిని విశాఖపట్నం లో 3 చెక్ పోస్ట్ ల దగ్గర నియమించారు. అలాగే కాకినాడ లో కూడా సుమారు 700 కిట్లు అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలుస్తోంది.. దీంతో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను చాలా సులభంగా గుర్తించి కట్టడి చేయడానికి వీలుంటుందని అధికారులు చెబుతున్నారు. పీడీఎస్ బియ్యంలో పోషక విలువలు పెంచేవిధంగా ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రేషన్ బియ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యం కలపడం ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రక్తహీనత, పోషకాహార లోపం సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించింది. వీటివల్ల ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 లాంటిముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి.. ఈ ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్రతీ క్వింటాల్ సాధారణ బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ రైస్ కర్నల్స్ కలుపుతున్నారు. 100 కిలోల బియ్యంలో అంటే ఒక శాతం వంతు ఫోర్టిఫైడ్ బియ్యం ఉంటుంది.. ఇప్పుడు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో పట్టించేందుకు ఈ ఫోర్టిఫైడ్ రైస్ ఉపయోగ పడుతున్నాయి..

# పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం

**విజయవాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం ఉందంటున్నారు. పవన్ కల్యాణ్ పదే పదే పదిహేనేళ్ల పాటు కూటమి కలసి ఉంటుందని చెబుతూ వస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ పెట్టే షరతులు కూడా మారతాయంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే పవన్ కల్యాణ్ గౌరవంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను ఇబ్బందిపెట్టే విధంగా మాట్లాడినా మిత్రధర్మం కోసం పవన్ కల్యాణ్ సహిస్తూ కూటమి విచ్ఛిన్నం కాకపోవడానికి తానే కారణమని గట్టిగా చెప్పదలచుకున్నారు. ఇప్పటి వరకూ మిత్రపక్షాల్లో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే జనసేన పై కొంత నోరు జారారుఅదేసమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం చాలా వరకూ సంయమనం పాటిస్తూ వస్తున్నారు. అందుకు దూరాలోచన కారణమన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించిన ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టగలిగారు. కీలకమైన



పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ శాఖ వంటివాటిని ఏరికోరి తీసుకున్నారు. అంతేకాదు కొన్ని విషయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కూడా మంత్రి మండలి సమావేశాల్లో ప్రశ్నిస్తున్నారు. గతంలో అమరావతి రాజధాని రైతుల నుంచి అదనపు భూముల విషయంలో అభ్యంతరాలు తెలపడంతో పాటు ఇటీవల లూలూ సంస్థ పెట్టిన షరతులను కూడా ప్రశ్నించి తాను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తానని సిగ్నల్స్ అధికార టీడీపీకి ఇవ్వగలిగారు.మరోవైపు 2024 ఎన్నికల వరకూ ఆయన ఎమ్మెల్యేగా కూడా ఎన్నిక కాలేదు. దీంతో అనుభవం లేకపోవడంతో సీట్ల పంపకంలో గాని, చివరకు మంత్రి పదవుల విషయంలోగాని ఒకింత రాజీ పడ్డారు. తాను తక్కువ సంఖ్యలో సీట్లు తీసుకున్నానని ఆయనకు తెలుసు. జనసైనికులకే కాదు తన అభిమానులకు కూడా అది నచ్చదని తెలిసినా చంద్రబాబు అనుభవానికి పెద్దపీట వేయాలని సహకరించారు. ఇకపై అలా ఉండదంటున్నారు. ఎందుకంటే ఉప ముఖ్యమంత్రిగా ఎటూ వచ్చే ఎన్నికల నాటికి ఐదేళ్ల అనుభవం ఉంటుంది. అందుకే వచ్చే ఎన్నికల్లో షరతులు ఉంటాయన్నది జనసైనికుల నుంచి వినిపిస్తున్నమాట. అలాగే సీట్ల విషయంలోనూ రాజీ ఉండదన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచి వ్యక్తమవుతుంది. తనకు కూటమి కలసి ఉండటం ఎంత అవసరమో టీడీపీకి అంతకంటే ఎక్కువ అవసరం కావడంతో ఈరోజు షరతులు వర్తిస్తాయని జనసైనికులు బాహాటంగానే చెబుతున్నారు.

## శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నె తెచ్చేలా పని చేయాలని సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం "దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సీఆర్పీఎఫ్ కు చెందిన 10 మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు..నిస్వార్థ సేవ." అని అన్నారు. సమాజంలో అశాంతి సష్టించి...లబ్ది పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్ గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జీడీ నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సీసీ టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది." అని సీఎం స్పష్టం చేశారు. మంగళగిరిలోని 6 ఏపీఎస్పీ బెటాలియన్ లో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థూపం వద్ద పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అమరులు వారు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## నిందితులకు కఠినంగా శిక్షపడాలి.

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు. లక్ష్మీనాయుడు హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలి. ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు. చనిపోయిన లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం. భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారం. ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాటిజ్ చేయాలని సీఎం ఆదేశం. లక్ష్మీ నాయుడు పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్న సీఎం చంద్రబాబు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని చెప్పిన సీఎం. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందన్న సీఎం. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించిన సీఎం. లక్ష్మీ నాయుడు హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగింత కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పీపీని నియమించాలని ఆదేశాలు ఇచ్చిన సీఎం చంద్రబాబు.

**బాణసంచా పేలుడు మృతులకు రూ. 15 లక్షలు..**

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బాణసంచా పేలుడు ఘటనపై నివేదిక అందిన వెంటనే మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు రూ. 15 లక్షలు ప్రకటించారు. షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు మెటిరీయల్ మాన్యుఫాక్చరింగ్ చేశారని నివేదికలో వెల్లడి. హార్డ్ మెటీరియల్ వాడటం వల్లే స్పార్క్ వచ్చి, మాన్యుఫాక్చరింగ్ జరుగుతున్న ప్రాంతంపై పడిందని పేర్కొన్న అధికారులు. ఏమాత్రం నిబంధనలు పాటించలేదని నివేదికలో వెల్లడి. పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు పరిహారం అందించాలని సీఎం ఆదేశం. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందించాలని ఆదేశం.

## భీమవరంలో పేకాట..

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దీనిపై ఆరా తీశారు. ఒకవేళ పోలీసు అధికారుల దష్టికి వచ్చిన వివరాలు, దానిపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రివర్యులు రాష్ట్ర డీజీపీకి స్పష్టం చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డి.ఎస్.పి. జయసూర్య వ్యవహారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. భీమవరం డి.ఎస్.పి. పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయనీ, సివిల్ వివాదాలలో సదరు అధికారి జోక్యం చేసుకొంటున్నారనీ, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నారనే తరహా ఫిర్యాదులు ఉప ముఖ్యమంత్రివర్యుల దష్టికి వచ్చాయి. మంగళవారం మధ్యాహ్నం పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఈ అంశంపై ఉప ముఖమంత్రి పవన్ కల్యాణ్ గారు ఫోన్ లో మాట్లాడారు. తన దష్టికి వచ్చిన ఫిర్యాదులు ప్రస్తావించి డి.ఎస్.పి. వ్యవహార శైలిపై నివేదిక పంపించాలని స్పష్టం చేశారు. అసాంఘిక వ్యవహారాలకు డి.ఎస్.పి. స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలని, పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలన్నారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియచేయాలన్నారు. ప్రజలందరినీ సమదష్టితో చూసి శాంతిభద్రతలను పరిరక్షించాలని దిశానిర్దేశం చేశారు. భీమవరం డి.ఎస్.పి.పై వచ్చిన ఆరోపణలను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రికీ, రాష్ట్ర డీజీపీకి తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## రాష్ట్రంలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు

-మొదటిపేజీ తరువాయి



ఈ డయాలసిస్ కేంద్రాలు కొత్తగా రానున్నాయని చెప్పారు. ప్రతి కేంద్రంలో ప్రతి రోజూ మూడు సెషన్ల ద్వారా 15 మందికి చొప్పున రక్త శుద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పిఎంఎన్డీపీ) కింద ఏర్పాటు కానున్న ఒక్కొక్క కేంద్రంలో సుమారు రూ.75 లక్షలు విలువచేసే 3 రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలు సమకూరుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 232 కేంద్రాలు పనిచేస్తున్నాయి. రానున్న కొత్తవాటితో కలిపి వీటి సంఖ్య 239కు చేరుకుంటుంది. ఎస్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లో కొత్త డయాలసిస్ కేంద్రాలు త్వరలో పనిచేయనున్నాయి. పీపీపీ విధానంలో వీటి నిర్వహణ బాధ్యతలను ఓ సంస్థకు అప్పగించారు. మిగిలిన కేంద్రాలను కూడా పీపీపీ విధానంలో నడిపేందుకు టెండర్లు పిలవాలని రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివద్ధి సంస (ఏపీఎంఎస్ఐడీసీ)ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 232లో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు అనుబంధంగా పీపీపీ విధానంలో 173 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిల్లో 153 కేంద్రాలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో, మిగిలినవి బోధన, ఇతర ఆసుపత్రుల్లో ఉన్నాయి. వీటి ద్వారా 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో వేలాది మంది రోగులు 10,62,008 సార్లు డయాలసిస్ చేయించుకున్నారని వెల్లడించారు.

# విప్లవ జ్వాల అమరజీవి అష్ఫాఖ్

మాతృదేశ విముక్తి పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన యువ విప్లవ కారుల్లో అష్ఫాఖుల్లా ఖాన్ ప్రముఖుడు. వయసుకు మించిన పరిణితితో కేవలం 27 సంవత్సరాలకే నూరేళ్ళ ఖ్యాతినార్జించి, దేశంకోసం ఉరితాడును ముద్దాడిన మేరునగ ధీరుడు. మాతృభూమిని ఆంగ్లేయుల దాస్యశృంఖలాల నుంచి విముక్తం చేయాలనుకున్న క్రమంలో తనత్యాగం వృధా పోదని, మరెందరో త్యాగధనులకు స్ఫూర్తినిస్తుందని నిర్భయంగా ప్రకటించిన సాహస వీరుడు. తనదేశం తప్పకుండా స్వేచ్ఛా వాయువులు పీలుస్తుందని, అతిత్వరలో బానిస సంకెళ్ళు తెగిపోతాయని ధీమాగా పలికిన దేశభక్తుడు. దేశంలోని కోట్లాది మంది ముస్లింలలో దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ఎక్కబోతున్న మొట్ట మొదటి అదృష్టవంతుడిగా గర్వపడుతున్నానంటూ ఉరితాడును ముద్దాడి తానే మేడలో వేసుకున్నధీశాలి. నా దేశ సోదరులారా.! మీరు మొదట భారతీయులు. ఆ తర్వాతే మీమీ మతధర్మాలు. మీరు ఏమతం వారైనప్పటికీ పరస్పరం కలహించుకోకండి. ఐకమత్యంతో ఆంగ్లేయులను ఎదిరించండి. దేశ విముక్తే మన లక్ష్యం కావాలి ‘. అంటూ దేశంపట్ల బాధ్యతను గుర్తుచేస్తూ కర్తవ్యబోధ చేసిన దార్శనికుడు. ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసి ముచ్చెమటలు పట్టించిన అష్ఫాఖుల్లాఖాన్ 1900 సంవత్సరం అక్టోబర్ 22 తేదీన ఉత్తర ప్రదేశ్ లోని షాజహాన్‌పూర్ లో జన్మించాడు. మజ్హరున్నీసా, షఫీఖుల్లాహ్ ఖాన్ తల్లిదండ్రులు. ఆరుగురు సంతానంలో అష్ఫాఖ్ చిన్నవాడు. మిషనరీ స్కూల్ లో చదువుకున్నాడు. తల్లి దండ్రులు విద్యావంతులు. తండ్రి షఫీఖ్ పోలీసు శాఖలో ఉద్యోగం చేశాడు. అష్ఫాఖ్ ప్రాథమిక ఇస్లామీయ పరిజ్ఞానమంతా తల్లి వద్దనే నేర్చుకున్నాడు. అష్ఫాఖ్ కు ధార్మిక విద్యలో మంచి శిక్షణ ఇప్పించాలనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు ఒక ధార్మిక గురువును ఏర్పాటు చేశారు. ఆ పండితుడు కూడా గొప్ప దేశభక్తుడు. ఎట్టి పరిస్థితిలోనూ విదేశీ వస్తువులు వాడేవాడుకాదు. ఆంగ్లేయుల అరాచకాలను, వారి ఆధిపత్య ధోరణిని అష్ఫాఖ్ కు విడమరచి చెప్పేవాడు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి విముక్తి కల్పించడం గొప్ప పుణ్యకార్యమని, వారికి సహకరించినా, వారితో స్నేహం చేసినా నరకం రుచి చవిచూడాల్సి ఉంటుందని చెప్పేవాడు. గురువు మాటలు అష్ఫాఖ్ ను అమితంగా ప్రభావితం చేశాయి. స్వయంగా తల్లికూడా విద్యాధికురాలు కావడంతో పిన్న వయసులోనే అతనికి గొప్ప జ్ఞాన సంపద సమకూరింది. కుటుంబ నేపథ్యం రాజకీయాలకు అతీతమైనా, తన ఆలోచనలు మరోలా సాగేవి. దీంతో అష్ఫాఖ్ ఎప్పుడెప్పుడు విప్లవోద్యమంలోకి దూకాలి, ఎప్పుడు బ్రిటిషర్ల ముష్కర పాలన నుండి దేశానికి విముక్తి కల్పించాలి.. అని కలలు కంటూ ఉండేవాడు. సరిగ్గా ఆసమయంలోనే గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం కూడా



ప్రారంభమైంది. విద్యార్థిగా ఉంటూనే అష్ఫాఖ్ ఆ ఉద్యమంలో పాలు పంచుకున్నాడు. విదేశీ వస్తువులను వాడడం , ఆంగ్ల వస్త్ర ధారణ చేయడం మానేశాడు. విదేశీ వస్తువుల వాడకం ఆంగ్లేయుల బానిసత్వానికి చిహ్నమని, వీటి వాడకం మానేయాలని ప్రచారమే ప్రారంభించాడు. ఈచర్య కుటుంబీకుల్ని కలవర పరిచింది. మిషన్ స్కూల్ ఆయన్ని పాఠశాలనుండి బహిష్కరించింది. అయినా సరే అష్ఫాఖ్ బెదరలేదు, నిరాశ చెందలేదు. ప్రపంచంలోని ప్రభావవంతమైన విప్లవ వీరుల చరిత్రలు చదివి ప్రేరణ పొందేవాడు. తను కుడా వారికి లాగానే మాతృదేశంకోసం పోరాడి చరిత్రలో నిలిచి పోవాలని, దానికోసం తాను ఏమైపోయినా పరవాలేదని దృఢంగా నిర్ణయింకున్నాడు. మిషన్ స్కూల్లో విప్లవ దళ సభ్యుడు, సహ విద్యార్థి రాజారాం కోసం వెదికాడు. కాని అతని జాడ దొరకలేదు. ఇతర విప్లవ దళ సభ్యులను కలుసుకోడానికి ప్రయత్నించి, చివరికి రాంప్రసాద్ బిస్మిల్ ను కలుసుకోగలిగాడు. తనుకూడా అష్ఫాఖ్ కు లాగానే దేశ విముక్తికోసం కలలు గంటూ దేనికైనా సిద్ధమని రంగంలోకి దూకిన విప్లవకారుడు. పదహారణాల సనాతనవాది. ఆర్యసమాజీకుడు. ఒకవైపు అష్ఫాఖ్ సాంప్రదాయ కుటుంబానికి చెందిన ముస్లిం. మరోవైపు సనాతన హిందూ కుటుంబానికి చెందిన ఆర్య సమాజ సభ్యుడైన హిందువు. ఉప్పు, నిప్పు లాంటి పరిస్థితి. చాలాకాలం ఇద్దరి మధ్య సఖ్యత కుదరలేదు. కాని ఇద్దరి లక్ష్యం ఒక్కటే.. బానిస బంధనాలనుండి దేశానికి విముక్తి. ఎవరి ధర్మాలను వారు పాటిస్తూనే దేశం కోసం ఒక్కటై భావితరాలకు ఆదర్శంగా నిలిచిపోయ్యారు. ఇప్పుడు వీరికి ఉద్యమ అవసరాలకోసం పైకం కావాలి. దానికోసం ఒక పథకం ఆలోచించి, ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టాలని నిర్ణయించారు. అందులో భాగంగా 1925 ఆగష్టు 9 వ తేదిన అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ , చంద్రశేఖర్ ఆజాద్ , రాజేంద్ర లాహిరి, రోషన్ సింగ్ లాంటి మరికొందరు విప్లవ మిత్రులతో కలిసి కాకోరీ గ్రామం వద్ద ప్రభుత్వ ఖజానాతో వెళుతున్న రైలును దోపిడీ చేశారు. పట్టుమని పదిమంది కూడా లేని యువకులు ఏకంగా బ్రిటిషోడి ఖజానాకే గురి పెట్టి, రైలునే దోచేయడం ఆంగ్లాధికారులకు తల తీసేసినంతపనైతే, ఉద్యమ కారులకు కొత్త ఉత్సాహాన్ని అందించినట్లయింది. దీంతో ఆంగ్లాధికా రులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సోదాలు ముమ్మరం చేసి, సెప్టెంబరు 26 న రాంప్రసాద్ బిస్మిల్ ను అరెస్టుచేశారు. అష్ఫాఖ్ ఇంటిపైకూడా పోలీసులు దాడిచేశారు. కాని అష్ఫాఖ్ వారికి దొరక్కుండా తప్పించుకున్నాడు. ఎలాగో బనారస్ చేరుకొని పది నెలలపాటు అక్కడే ఒక కంపెనీలో పనిచేశాడు. తరువాత ఇక ఏమాత్రం అజ్ఞాతంలో ఉండలేక దేశానికి ఉపయోగపడాల్సిందేనని, దానికోసం మార్గాలు అన్వేషిస్తూ ఢిల్లీ చేరుకున్నాడు. అక్కడొక మిత్రుడు చేసిన నమ్మక ద్రోహంతో పోలీసులకు పట్టుబడ్డాడు. నయానా భయానా లొంగదీసుకొని మిగతా వారి సమాచారం రాబట్టాలని పోలీసులు ఎంతప్రయత్నించినా అష్ఫాఖ్ ఏమాత్రం భయపడలేదు. చివరికి 1927 డిసెంబర్ 19 వ తేదీన అష్ఫాఖ్ ను ఉరితీయాలని తీర్పు వెలువడింది. ప్రాణత్యాగానికి ఏనాడో సిద్ధపడ్డ అష్ఫాఖ్ , మాతృదేశ విముక్తికోసం ఉరికంబాన్నెక్కబోతున్నందుకు గర్వపడుతున్నానని సగర్వంగా ప్రకటించాడు. ఇంతటి అదృష్టం అందరికీ దక్కదని, ఇన్నికోట్ల మంది ముస్లిం జనాభాలో దేశంకోసం బలిపీఠమెక్కబోతున్న తొలి ముస్లిం ను తానే అయినందుకు సంతోషంతో పొంగిపోతున్నాని గర్వంగా చెప్పుకున్నాడు. ఉరితాడును పూమాలగా స్వీకరించిన ఈధీశాలి, ‘ నా మాతృదేశమా.. సదా నీసేవ చేస్తూనే ఉంటా.. ఉరిశిక్షయినా, యావజ్జీవమైనా.. సంకెళ్ళ దరువుతో నీ కీర్తిగానం చేస్తూనే ఉంటా.’ అని కవితాత్మకంగా తన దేశభక్తిని చాటిచెప్పాడు. ఆరోజు రానే వచ్చింది. అష్ఫాఖ్ తెల్లవారుఝామున్నే నిద్రలేచి స్నాన పానాదులు ముగించుకున్నాడు. శుభ్రమైన వస్త్రాలు ధరించాడు. ప్రాతఃకాల ఫజర్ నమాజు (దైవప్రార్థన) ఆచరించాడు. తరువాత ఖురాన్ పారాయణంలో లీనమైపోయాడు. అంతలో జైలు అధికారులు అక్కడికి వచ్చారు. వారిని చూస్తూ పలకరింపుగా, ‘ ఏర్పాట్లు పూర్తయ్యాయా ? ‘అని ప్రశ్నించాడు చిరునవ్వుతో.. ‘మన్నించండి, మేము నిమిత్తమాత్రులం’ అన్నారు వారు. ‘ అయ్యో.. ఉద్యోగులుగా మీ ధర్మం మీరు నెరవేర్చారు. ఇందులో మీ తప్పేమీ లేదు అంటూ, ఖురాన్ గ్రంథం చేత పట్టుకొని ‘ దేవా.. వచ్చేస్తున్నా ..!’ అంటూ వధ్యస్థలి వైపుకు కదిలాడు అష్ఫాఖ్ చిరుదరహాసంతో..ప్రాతఃకాల ప్రకృతి మాత ఈతంతంగాన్నంతా చేష్టలుడిగి చూస్తూఉండి పోయింది. అమరజీవి అష్ఫాఖుల్లా ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపొయ్యాయి. కేవలం 27 సంవత్సరాల అతి పిన్నవయస్సుడైన దేశభక్తుడు నిండునూరేళ్ళ జీవితాన్ని పణంగా పెట్టి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచాడు. వందేళ్ళ కీర్తిని మూటగట్టుకున్నాడు. భూప్రపంచం ఉన్నంత వరకు దేశం పట్ల బాధ్యతను గుర్తుచేస్తూ షహీద్ అష్ఫాఖ్ త్యాగం సజీవంగా ఉంటుంది.

# నత్తి జబ్బు కాదు... ఇబ్బందే

నత్తి అనగా అసంకల్పిత పునరుక్తుల ద్వారా ప్రసంగ ప్రవాహమునకు విఘాతం కలిగించే ప్రసంగ లోపం. దీనిలో శబ్దాలు, పదాంశాలు, పదాలు లేదా పదబంధాల యొక్క పొడిగింపు అలాగే అసంకల్పిత నిశ్శబ్ద అంతరాయాలు లేదా నిరోధాలు ఉంటాయి, అందువలన నత్తి ఉన్న వ్యక్తి ధ్వనులను స్పష్టంగా పలకడం సాధ్యం కాదు. ఎవరైనా మాట్లాడే టప్పుడు మాటలు తడబడటం లేదా ముద్ద ముద్దగా మాట్లాడటం, కొన్ని అక్షరాలు సరిగా పలక లేకపోవడం జరుగు తుంటుంది. ఈ విధంగా తరచుగా జరుగు తున్నట్లయితే వారికి నత్తి ఉందని అర్థం. ప్రపంచ నత్తి నివారణ అవగాహనా దినోత్సవమును ప్రతి సంవత్సరం అక్టోబరు 22న జరుపు కుంటారు. 1998, అక్టోబరు 22న ‘ఇంటర్నేషనల్ ఫ్లూయెన్సీ అసోసియేషన్’, ‘ఇంటర్నేషనల్ స్టట్టెరింగ్ అసోసియేషన్’, యూరోపియన్ లీగ్ ఆఫ్ స్టట్టెరింగ్ అసోసియేషన్’ సంస్థలు సమావేశమై నత్తిపై ప్రజలకు అవగాహన కలిగించటం ద్వారా దానిని నివారించవచ్చని ఒక నిర్ధరణకు వచ్చాయి. అంతే కాకుండా ప్రతి సంవత్సరం అక్టోబరు 22న అంతర్జాతీయ నత్తి నివారణ అవగాహనా దినోత్సవం నిర్వహించాలని పిలుపు నిచ్చాయి. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం పలు దేశాలు, సంస్థలు “నత్తి” నివారణ పట్ల అవగాహనా కార్య క్రమాలు నిర్వహిస్తున్నాయి. మనం మాట్లాడేటప్పుడు అక్షరాలు ఒక దాని తరువాత మరోటి నిర్దిష్ట సమయంలో ఉచ్చరించడం వలన ఇతరులకు ఆ ధ్వనులు స్పష్టంగా వినిపిస్తాయి. ఊపిరితిత్తుల నుండి బయటకు వచ్చేగాలి, స్వరపేటిక లోని స్వరతంత్రుల ప్రకంపనలతో స్వరంగా మారి బయటకు వచ్చే టప్పుడు నాలుక పలు విధాలుగా కదిలించడం వలన అనేక శబ్దాలు ఉచ్చరించ గలుగుతాము. ఈ ప్రక్రియ మొత్తం మెదడు పర్య వేక్షణలో అతివేగంగా జరుగుతూ కొన్ని సెకండ్ల వ్యవధిలోనే పూర్తవు తుంటుంది. అయితే ఈ ప్రక్రియలో ఒక్కోసారి కొన్ని అసమానతలు తలెత్తి స్వరతంత్రులు సరైన సమయానికి తెరచుకోక పోవడం, నాలుక నిర్దిష్ట సమయంలో కదలక పోవడం లేదా నాలుక ఒకే చోట ఎక్కువ సేపు ఉండిపోవడం వలన శబ్దాలు, పదాలు, వాక్యాలు ఆగి ఆగి రావడం లేదా అవే ధ్వనులు మళ్ళీ మళ్ళీ రావడం జరుగుతుంది. పుట్టుకతో వినికిడి సమస్య ఉన్న వారికి మాటలు నత్తిగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. కొంత మందిలో భయం, టెన్షన్, ఇతరులను అనుకరించడం వల్ల, వంశపారంపర్యంగా నత్తి వస్తుంది. కొందరిలో ఒక అక్షరం బదులు ఇంకొక అక్షరం పలుకు తుంటుంది. వీటిని స్పీచ్ థెరపీతో నయం చేయవచ్చు. నేటి రోజుల్లో చిన్న పిల్లలు నత్తినత్తిగా మాట్లాడటం ఒక సాధారణ సమస్యగా మారింది. ముఖ్యంగా ఈ సమస్య 2సంవ త్సరాల నుండి 5ఏళ్ళ మధ్య ఉంటుంది. చిన్న పిల్లలు నత్తి నత్తిగా మాట్లాడటాన్ని ఇంగ్లిష్‌లో స్టామరింగ్ లేదా స్టట్టరింగ్ అంటారు. ఒక పదాన్ని ఉచ్చరించే సమయంలో తొలి అక్షరాన్ని పదే పదే పలుకుతూ ఉండటం, లేదా ఆ పదాన్ని గబుక్కున ఉచ్చరించలేక అదే మాటను మళ్లీ మళ్లీ అంటుం డటం, ఒక్కోసారి మాట ఆగిపోయి ఒక పట్టాన గొంతు పెగిలి బయటకు రాకుండా ఉండటం... ఇవన్నీ స్టామరింగ్ లేదా స్టట్టరింగ్‌లో భాగమే. స్టామరింగ్ అన్నది చాలా సాధారణ సమస్య. నత్తికి చాలా కారణాలు ఉన్నాయి. జన్యుపర మైన, న్యూరో ఫిజియలాజికల్ మార్పుల వల్ల ఒక్కోసారి నత్తి రావచ్చు. నత్తి ఉన్న పిల్లల్లో కొందరికి వినికిడి సమస్య కూడా ఉండవచ్చు. కాబట్టి పై సమస్యలు ఉన్నాయా లేదా అని పరీక్షించడం చాలా ముఖ్యం. పిల్లల మానసిక స్థితిని సరిగ్గా అర్థం చేసుకోకుండా వారిని ఇతరులతో పోల్చిచూడటం, వాళ్లపై ఒత్తిడి పెంచడం వంటి కారణాలతో స్టామరింగ్ ఇంకా ఎక్కువ కావచ్చు. మాటలు నేర్చుకునే వయసు పిల్లల్లో స్టామరింగ్ అన్నది చాలా సాధారణంగా కనిపించే సమస్య. అయితే వాళ్లలో వయసు పెరుగుతున్న కొద్దీ సమస్య తగ్గుతూ ఉంటుంది. పిల్లల్లో ఒకవేళ స్టామరింగ్ ఉంటే... ఐదేళ్లు వచ్చేనాటికి 65 శాతం మంది పిల్లల్లో, యుక్తవయసు వచ్చేదానికి ముందుగా 75 శాతం మందిలో ఈ సమస్య తగ్గిపోతుంది. నత్తి బాలికలంటే బాలురలో నాలుగు రెట్లు అధికంగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. 15 మిలియన్ల మందికి నత్తి ఉంటే అందులో అధికంగా పిల్లలే ఉన్నారని అంచనా. రెండు నుంచి ఏడు సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కొందరిలో అకస్మికంగా నత్తి మాటలు వస్తాయి. కొంతకాలం కొనసాగుతాయి. నత్తిగా మాట్లాడే వారిని ఎగతాళి చేయకూడదు. ఇతరులు ఎగతాళి చేసిన కొద్దీ వారి సమస్య మరింత పెరగగలదు. నత్తి అనేది రోగం కాదు, వీరిలో శారీరకంగా ఎటువంటి సమస్యలూ ఉండవు. అందువలన మందులు శస్త్ర చికిత్సల వలన ఇది నయం కాదు, కాని వారిలో మానసిక ఒత్తిడిని, భయాన్ని తగ్గించే ప్రత్యేక చికిత్సా విధానం ద్వారా నత్తిని నయం చేయవచ్చు. ఈ ప్రత్యేక చికిత్సా విధానంలో మాట్లాడే క్రమంలో స్వరతంత్రులు, నాలుక, పెదవుల కదలికలు, గాలి సరఫరాలోని అసమానతలు సరిచేయడం, వాటిని సమన్వయంతో పని చేయించ గలడం జరుగుతుంది, తద్వారా నత్తి ఉన్నవారు మామూలుగా మాట్లాడ గలుగుతారు. వాస్తవంగా జబ్బు కాదు. ఇబ్బంది మాత్రమే. మాటలు తడబడుతున్నా, ఆగుతూ, సాగుతూ ముక్కలు ముక్కలుగా వస్తున్నా నిపుణులను సంప్రదించాలి. స్పీచ్ థెరపీ చేస్తే నత్తి నూరు శాతం తగ్గుతుంది. వయస్సును బట్టి థెరపీ ఉంటుంది. స్పీచ్ ట్రైనింగ్ ద్వారా సాధారణం గానే మాట్లాడేలా చేయవచ్చు. నత్తి ఉన్న పిల్లలు మాట్లాడు తున్నప్పుడు వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. వాళ్లను తొందర పెట్ట కూడదు. వాళ్లకు మాట మాట్లాడు తున్నప్పుడు నత్తి వస్తుంటే వాళ్ల తరఫున మనమే మాట్లాడ కూడదు. వాళ్లు మాట్లాడు తుండగా మధ్యలోనే అందుకుని మాట్లాడ కూడదు. వాళ్లు చెప్పదలచు కున్నది పూర్తిగా చెప్పే వరకూ ఆగి వినాలి. వాళ్లను పూర్తిగా మాట్లాడ నిచ్చేలా ప్రోత్సహించాలి. స్పీచ్ ఫ్లుయెన్సీ, స్టామరింగ్ మాడిఫికేషన్ వంటి స్పీచ్‌థెరపీ ప్రక్రియల ద్వారా మంచి ప్రయోజనం ఉంటుంది. చాలా మంది భాషావేత్తలు, వక్తలు ప్రాక్టీస్ ద్వారా నత్తిని జయించిన వారు ఉన్నారు. నత్తిని అధిగమించాలి అనుకున్నవారు ఈఎన్‌టీ నిపుణులను, స్పీచ్ థెరపిస్ట్‌లను సంప్రదించాలి. అదే సమయంలో ఈ సమస్యకు ఇంట్లో కూడా కొన్ని సాధారణ విధానాలు మరియు పద్దతులను ఉపయోగించి సమస్యను అధిగమించవచ్చు.

## యూట్యూబర్ హర్ష సాయి ఫౌండేషన్ పేరిట ఘరానా మోసం

**నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, అక్టోబర్ 21(శుభోదయం న్యూస్) :**

మండల పరిధిలోని తల మరల వాండ్లపల్లి పంచాయతీలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కె.. బయప్ప ఇంస్టాగ్రామ్ లో హర్ష సాయి ఫౌండేషన్ పేరుమీద ప్రకటన చూసి వారి కుటుంబంలోని నాన్నమ్మకి అనారోగ్యం కి గురికావడంతో ఆర్థిక సహాయం అభ్యర్థించారు. దీనిని ఆసరాగా తీసుకున్న కొందరు సైబర్ నేరగాళ్లు 2000 రూపాయలు ఫీజు చెల్లిస్తే చారిటీ తరఫున మూడు లక్షల 50 వేల చెల్లిస్తామని నమ్మబలికి. సదరు బాధితుని వద్ద నుండి 1,80,000 వరకు వసూలు చేసి... మూడు రోజులు వదులుకొని బెంగళూరుకు వస్తే నీకు నీకు సంబంధించిన మొత్తాన్ని నగదు రూపంలో చెల్లిస్తామని నమ్మబలికారు... అయితే పలు రకాలైన మాటలతో నమ్మించి మోసం చేసి నమ్మించి మోసం చేసి చివరకు 1,80,000 బాధితులు అకౌంట్ నుండి నేరగాళ్లు తమ అకౌంట్ జమ చేసినా కూడా... మళ్లీ తిరిగి కొంత మొత్తం చెల్లించాలని అనడంతో వారి వ్యవహార శైలిపై అనుమానం వచ్చిన బాధితుడు. కర్ణాటకలోని అలహంక సైబర్ క్రైమ్ కి ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదు చేసుకొని అమౌంట్ పంపిన అకౌంట్ ని హోల్డ్ చేశామని బాధితునికి తెలియజేసి స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి కలవమన్నారు.. ఈ విషయంపై ఎస్సై మబ్బుల్ భాష ని వివరణ కోరగా జరిగిన సంఘటన వాస్తవమేనని ఎవరు కూడా అత్యాశకు వెళ్లి ఆయన తెలిపారు.. ఈ సంఘటన విచారిస్తామని తెలియజేశారు..



## ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసన వల్ల విద్యార్థులకు విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తుల ఆవేదన

**ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా పోలవరం మండలం, కొత్త నూతన గూడెం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకి విద్యార్థులు, విద్యార్థులు గతంలో దాదాపు 150 నుంచి 200 మంది పిల్లలు చదువుకునే వాళ్ళు ఇక్కడ ఈసౌండ్స్ వల్ల ఈ కాళీ సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, నుంచే వచ్చే వాసన ప్లాస్టిక్, నుంచి వచ్చే దుర్వాసన కి విద్యార్థులకివిష జ్వరాలు, విద్యార్థులకితల్లిదండ్రులు విద్యార్థులు స్కూలుకు పంపడం కూడా ఆందోళనంగా భయాందోళనలో ఉన్నారు తల్లిదండ్రులు, ఈ చుట్టుపక్కల నివసించే కుటుంబాలకు తీవ్ర అనారోగ్యాలతో, హార్ట్ పేషెంట్లు, డెంగ్యూ జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థి తల్లిదండ్రులు గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుచున్నాము.

## కొట్టుకుపోయిన కల్వర్టు ను పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి

**జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్):**



మండలంలోని వంకవారిగూడెం గ్రామంలో ఉన్న కల్వర్టు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా బాగా దెబ్బతిని, గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ పరిస్థితిని పరిశీలించేందుకు మంగళవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కల్వర్టును సందర్శించి పరిశీలించారు. గ్రామ ప్రజల నుంచి వివరాలు అడిగి తెలుసుకొని, సంబంధిత అధికారులతో చర్చించి, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

**వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ విసీ.సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):**



తిరుపతి జిల్లా వెంకటగిరి తుఫాన్ తీవ్రతకు వెంకటగిరి నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో,రాబోయే రెండు రోజులలో మన వెంకటగిరి నియోజకవర్గంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.?ఈ నేపథ్యంలో, ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, ప్రజల భద్రత కోసం ముందస్తు రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు.ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహాయాన్ని అందించి ఆదుకోవాలని తెలియజేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలకు తరలి వెళ్లాలన్నారు.వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటిని దాటే సాహసం అస్సలు చేయవద్దనీ అన్నారు. ఎలక్ట్రిక్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దనీ, ఇంట్లోకి నీరు వస్తే వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలన్నారు.తగినంత త్రాగునీరు, మందులు, టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు, పొడి ఆహారం వంటి అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలనీ, వర్షంలో లేదా వరద నీటి దగ్గర పిల్లలు ఆడకుండా చూసుకోవాలనీ సూచనలు, సలహాలు ఇచ్చారు

## మెగా కంపెనీ నిర్లక్ష్యం

**కొద్దిపాటి వర్షానికి జలమయమైన నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు**

**శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):**



మెగా మెయిల్ కంపెనీ నిర్లక్ష్యంతో శ్రీకాళహస్తి వియ్యంపల్లి సమీపంలో ఉన్న నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు కొద్దిపాటి వర్షానికి వరద నీరు చేరి పూర్తిగా జలమయం అవుతున్నది. దీని ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరద నీరు రోడ్డుపై చేరడం వలన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీనిపై అధికారులు, నాయకులు స్పందించి మెగా మెయిల్ కంపెనీ వారిపై చర్యలు తీసుకొని మరమ్మత్తు గురైన రోడ్ల గుంతలను పూడ్చివేసి వర్షపు నీరు రోడ్డుపై నిలవకుండా చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# బద్వేలులో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం






బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. అమరవీరులైన జవాన్ కుటుంబాలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్న సిఐ లు లింగప్ప ,కృష్ణయ్య. ఎస్సైలు సత్యనారాయణ, జయరామిరెడ్డి కానిస్టేబుల్ హోంగార్డులు పాల్గొన్నారు.

## వైకాపా వెంకటగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా అభిరామ్

వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్):





Yuvajana Sramika Rythu Congress Party

తాడేపల్లి
అక్టోబర్ 18, 2025

పత్రికా ప్రకటన

పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, శ్రీ గానుగ వెంకటబాబు గారిని పార్టీ "వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షులు"గా నియమించడమైనది.

- పార్టీ కేంద్ర కార్యాలయం

#47, Bharatha Matha Road, Tadepalli, Guntur District, Andhra Pradesh – 522501.
Phone: 08645 295551, Fax: 08645 295553, www.ysrcongress.com, Email ID: centralofficeysrcp@gmail.com

తిరుపతి జిల్లా డక్కిలి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా డక్కిలి మండలం నరసనాయుడుపల్లి గ్రామానికి చెందిన గానుగ వెంకట బాబు (అభిరామ్). ను నియమించారు.ఈ సందర్భంగా గానుగ అభిరామ్ తన పై నమ్మకంతో వెంకటగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా డక్కిలి వైకాపా మండల నాయకుల సహకారంతో పార్టీ కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ ర్యాలీ, మానవ హారం

ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):




ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరవలేనివని యర్రగొండపాలెం యస్సై చౌడయ్య అన్నారు... ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్ చౌడయ్య ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పట్టణంలో ప్రదాన వీదులలో సాగింది. అనంతరం వైఎస్సార్ సెంటర్ లో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చౌడయ్య మాట్లాడుతూ దేశంకోసం ధర్మకోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల దైర్యసహాసాలను స్మరించుకోవాడం మనం వారికిచ్చే గౌరవమని తెలిపారు.. పోలీసులు లేనిదే సమాజంలో రక్షణ లేదని అలాంటి పోలీసులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విధ్యార్డులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా చమర్తి జన్మదిన వేడుకలు

సిద్దవటం మండల విలేఖరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):



రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు 54వ జన్మదిన వేడుకలు సందర్భంగా టక్కోలు గ్రామపంచాయతీలోని సీనియర్ తెలుగుదేశం నాయకులు శంకర్ రెడ్డి జగన్మోహన్ రాజుకు శాలువా కప్పి బొకేతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రాజు కులమతాలకు అతీతంగా మచ్చలేని నాయకుడని అందరిలో కలిసికట్టుగా మెలిగిపోతారని ఇటువంటి నాయకులు మరెన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం కార్యకర్తలు మరి కొందరు పాల్గొన్నారు.

## రెండు వర్గాలుగా చమ్మర్ధి జన్మదిన వేడుకలు

సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):



చమ్మర్తి జన్మదిన వేడుకలు సందర్భంగా సోమవారం సిద్ధవటం, సయ్యద్ జవహర్ భాష కార్యాలయంలో భాకరాపేట గ్రామాలలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు రాజశేఖర్, యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని రాజా నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశరధ రామానాయుడు,రాష్ట్ర పంచాయతీరాజ్ కమిటీఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య,రాష్ట్ర, దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వీరభద్రుడు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి. మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, పార్లమెంటు కార్యదర్శి నాగ ముని రెడ్డి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు తెలుగుదేశం పార్లమెంటు కార్యదర్శి నాగ మునిరెడ్డి, చెంచయ్య నాయుడు, నాగ బూసి నాయుడు, బాల్ రెడ్డి, సిటీ మస్తాన్, చంద్రారెడ్డి, శ్రీనివాసులు యాదవ్, మైనార్టీ ఖాదర్ బాషా, తదితర మండల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువు పురుగు మందుల దుకాణాలను సందర్శించిన వ్యవసాయ అధికారి

కర్నూలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

సి బెలగల్ మండల కేంద్రంలోలోని ఎరువు ,పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కిసాన్ మాల్ మరియు మన గ్రోమోర్ సెంటర్ ను సందర్శించి, ఎరువు పురుగుమందులను మరియు పలు రిజిస్టర్ లను పరిశీలించారు. అందులో భాగంగా ఎరువు మరియు పురుగుమందులను పరీక్షా నిమిత్తం శాంపుల్స్ తీశారు. ఈ శాంపుల్స్ నమూనాలను గుంటూరు మరియు తిరుపతి ల్యాబ్ నకు పంపుతున్నట్లు వ్యవసాయ అధికారి తెలియజేశారు. అదేవిధంగా స్టాక్ నిల్వలు మరియు ధరల పట్టికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఎమ్మార్పీ ధరల కన్నా రైతులకు అధికంగా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు మరియు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ దప్పిలేస్వరి అమ్మవారి సన్నిధిలో దీపావళి సంబరాలు...

బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):



బద్వేల్ మండల పరిధిలోని నక్కలగండి సమీపంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ దప్పిలేస్వరి అమ్మవారి సన్నిధిలో దీపావళి సంబరాలు అంగరంగ వైభవంగా శ్రీ సాయి వసుధ ట్రస్ట్ చైర్మన్ సొదరి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వేకువ జామునుండే అమ్మవారికి ప్రత్యేక పూలతో అమ్మవారి అలంకరణ లతో అమ్మవారి సన్నిధిలో దీపావళి సంబరాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోదరి వెంకట సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ దుష్ట శిక్షణకు దుష్ట రక్షణకు ప్రతీకగా నిలిచిన దీపావళి పండుగను ఆత్మీయంగా ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.. నరకాసుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణుని సత్యభామలను ఆశ్రయించగా సత్యభామ సమేతంగా శ్రీకృష్ణులు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసున్ని వధించి జగత్తుకి వెలుగులు నింపారని తెలియజేశారు.. ఈరోజు నుండి ప్రజలు నరక చతుర్దశిని సంతోషంగా జరుపుకుంటూ వెలుగుల పండగగా దీపావళిని ఆనందోత్సవాలతో ఆచరిస్తారని పేర్కొన్నారు.

## ప్రజల అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి ఉపాధ్యక్షులు శీలం నరసింహ గౌడ్.....

బ్రహ్మంగారిమఠం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన మండల టిడిపి ఉపాధ్యక్షులు మరియు మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం నరసింహ గౌడ్ మాట్లాడుతూ దుష్ట శిక్షణకు దుష్ట రక్షణకు ప్రతీకగా నిలిచిన దీపావళి పండుగను ఆత్మీయంగా ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.. నరకాసుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణుని సత్యభామలను ఆశ్రయించగా సత్యభామ సమేతంగా శ్రీకృష్ణులు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసున్ని వధించి జగత్తుకి వెలుగులు నింపారని తెలియజేశారు.. ఈరోజు నుండి ప్రజలు నరక చతుర్దశిని సంతోషంగా జరుపుకుంటూ వెలుగుల పండగగా దీపావళిని ఆనందోత్సవాలతో ఆచరిస్తారని పేర్కొన్నారు.

## అమరవీరుడు రాజేష్ కు నివాళులర్పించిన,ఆర్మీ జవానులు టిడిపి సీనియర్ నాయకులు..

బ్రహ్మంగారి మఠం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):




బ్రహ్మంగారి మఠం మండలం లోని పాపిరెడ్డిపల్లి గ్రామ వాసి వీర జవాన్ రాజేష్ కుటుంబ సభ్యులు ఆయన తల్లిదండ్రులు సతీమణి, స్వాతికి వస్త్రాలను కలికిరి 53వ బెటాలియం అన్నమయ్య జిల్లా జవానులు శ్రీనివాసులు, సత్య సాయి, రాజేష్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జవాన్ భార్య కు వస్త్రధానాన్ని అందజేశారు.అనంతరం టిడిపి సీనియర్ నాయకులు శ్రీ యపురెడ్డి శ్రీనివాసులురెడ్డి,పెంచల రెడ్డి తో కలిసి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నారాయణ,చలపతి, ఎం ఈ ఎఫ్ మండల అధ్యక్షులు కొడవటికంటి, గురవయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సగిలి ఆంథోని,మున్నెల్లి గురు ప్రసాద్ తో పాటు అమరవీరుడు రాజేష్ కుటుంబ సభ్యులు కలిసి ఆర్మీ జవాన్లకు ఘన సన్మానం చేశారు.

## గోపవరం మండలం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి....

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్):

బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దుష్ట శిక్షణకు దుష్ట రక్షణకు ప్రతీకగా నిలిచిన దీపావళి పండుగను ఆత్మీయంగా ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.. నరకాసుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణుని సత్య భామలను ఆశ్రయించగా సత్యభామ సమేతంగా శ్రీకృష్ణులు ఆశ్వయుజ చతుర్థినాడు యుద్ధంలో నరకాసున్ని వధించి జగత్తుకి వెలుగులు నింపారని తెలియజేశారు.



## యర్రంరెడ్డి పల్లె సర్పంచ్ నాదేండ్ల రంగయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్):



కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సమీప బంధువు యర్రంరెడ్డి పల్లె సర్పంచ్ నాదేండ్ల రంగయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో దారపనేని చంద్రశేఖర్ పాల్గొని రంగయ్య కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రంగయ్య కుటుంబ సభ్యులు సోదరుడు బురగ వెంకట రామయ్య, ధర్మపత్ని శ్రీమతి నాగమ్మ, కుమారుడు దేవి ప్రసాద్, కుమార్తెలు యం లక్ష్మి దేవి,బి శ్రీ లక్ష్మి, యం రాజేశ్వరి, కుమారులు నాదేండ్ల రమేష్,నాదేండ్ల రవికుమార్, మనవళ్లు, మనవరాళ్లు,యం మనోజ్ యం నిఖిల్, బి వెంకటేష్,బి ఉష్రశ్రీ,మందలాపు తిరుపతి నాయుడు,ముడియాల మురళి కృష్ణా రెడ్డి, మాగంటి సిద్ధయ్య, శివారెడ్డి, వేమూరి నవీన్,నాదేండ్ల రవితేజ ఉండేలా సుబ్బారెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటీ వెంకట సుబ్బయ్య,కౌలూరి ఖాజా రహంతుల్లా,యరశింగ్ రాయుడు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## పామూరు పట్టణంలో పోలీస్ అమరవీరుల దినోత్సవ ర్యాలీ

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్):



పామూరు పట్టణంలో పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా ప్రధాన వీధుల్లో పోలీస్ అమరవీరుల దినోత్సవం సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆధ్వర్యంలో సర్కిల్ పోలీస్ పరిధిలో పామూరు పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తు పామూరు పట్టణంలో భారీగా ప్రధాన వీధుల్లో పోలీస్ అమరవీరుల ర్యాలీ నిర్వహించారు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు శాంతి భద్రత పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని ప్రజలు పోలీసులు సోదర భావంతో ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు మరియు సర్కిల్ కార్యాలయం పరిధిలో చంద్రశేఖరపురం సబ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వర నాయక్ వెలిగండ్ల సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ పావని ఏ ఎస్ ఐ షేక్ జిలాని భాష పోలీస్ సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) :



అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్మృతి పరేడ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డా.వాసుదేవ వినోద్ కుమార్ జిల్లా ఎస్.పి బి. ఉమామహేశ్వర్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠం మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి..

బ్రహ్మంగారిమఠం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి సీనియర్ నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దుష్ట శిక్షణకు దుష్ట రక్షణకు ప్రతీకగా నిలిచిన దీపావళి పండుగను ఆత్మీయంగా ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.. నరకాసుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణుని సత్యభామలను ఆశ్రయించగా సత్యభామ సమేతంగా శ్రీకృష్ణులు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసున్ని వధించి జగత్తుకి వెలుగులు నింపారని తెలియజేశారు. ఈరోజు నుండి ప్రజలు నరక చతుర్దశిని సంతోషంగా జరుపుకుంటూ వెలుగుల పండగగా దీపావళిని ఆనందోత్సవాలతో ఆచరిస్తారని పేర్కొన్నారు.

# షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన... తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తిరామ్ కుమార్, సీనియర్ నాయకులు రావూరి కృష్ణ

జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ - కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):

శ్రీవారాహి24 క్రాఫ్స్ మూవీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆఫ్ ఏపీ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల పరిధిలో దీపావళి సందర్భంగా ఏర్పాటుచేసిన షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తిరామ్ కుమార్, సీనియర్ నాయకులు రావూరి కృష్ణ, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్టణ శివారు ప్రాంతాల్లో శివారు ప్రాంతంలో షార్ట్ ఫిలిమ్స్ ఎంత మనవి అయిందని, అనన్య మూవీ మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఎంతో అద్భుతంగా వచ్చిందని తెలియజేయడం జరిగింది. అనంతరం డైరెక్టర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ మాకు సహకరిస్తున్న అటువంటి ప్రతి ఒక్కళ్ళకే పేరుపేరునా ధన్యవాదాలు తెలిస్తే తెలియజేస్తూ ఉత్సాహంతులైన యువతీ యువకులు పాల్గొని శిక్షణ తీసుకొని అసోసియేషన్ నిబంధన ప్రకారము షార్ట్ ఫిలిమ్స్ అవకాశం ఇవ్వబడుతుందని డైరెక్టర్ ప్రసాద్ రాజు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్రావు, రవికిరణ్, తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. .



# కరాటేలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం సంపాదించిన అలేఖ్య

ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన అలేఖ్య ను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం సంపాదించిన అలేఖ్యకు స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు బలుసు నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కొయ్యలగూడెం గ్రామాన్ని దిశ దిశలు వ్యాపింప చేసే విధంగా మంచి పేరు తీసుకువచ్చిన అలేఖ్య అతి చిన్న వయసులోనే కరాటే పోటీలలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ సాధించడం హర్షించదగ్గ విషయమని, తాను జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులంతా కలిసి ఆమెకు ఉత్తమ ప్రతిభ సేవ పురస్కారాన్ని అందజేశారు. ఆయుష్ ఆయిల్స్ ప్రొప్రైటర్స్ ఆధ్వర్యంలో 2500 నగదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ జహంగీర్ చారి లక్ష్మీ రాజకుమారి సుధా శివ ఏడుకొండలు, అలేఖ్య తండ్రి శ్రీధర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తెదేపా యువ నాయకుడు జయరామ్ నాయక్ ను పరామర్శించిన తెదేపా నాయకులు

తనకల్లు, రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్):



తనకల్లు మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త జయరాం నాయక్ గత పది రోజులు ముందు టూ వీలర్ యాక్సిడెంట్ లో కాలు ఫ్యాక్చర్ అయి అనంతపురం హాస్పిటల్ ఆపరేషన్ చేయించుకుని ఈరోజు స్వగ్రామం తులసి నాయక్ తండాకు రావడంతో తెలుసుకున్న తెదేపా నాయకులు తాండాకు వెళ్లి పరామర్శించిన తనకల్లు హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాల్యం నాగభూషణం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమారుడు జక్కా వెంకటేష్ ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు వెళ్లి పరామర్శించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గులు దస్తగిరి

కర్నూలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ - పి నాగరత్నం (శుభోదయం న్యూస్):



కర్నూల్ మండలం నందనపల్లి గ్రామానికి కి చెందిన కాషపోగు మదుకుమార్ అనారోగ్య కారణాలవల్ల హాస్పిటల్ లో చికిత్స చేసుకున్నారు.అనంతరం ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున వారు సహాయం కోసం కోడుమూరు నియోజకవర్గము శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరిని సంప్రదించగా (సీఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద దరఖాస్తు చేసుకున్నారు. కావున వారికి 21-10-2025 తేదీన 60,877. రూపాయల చెక్కును కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి అందజేశారు.చెక్కును తీసుకున్న బాధితులు సీఎం నారా చంద్రబాబు నాయుడుకి మరియు డి.విష్ణువర్ధన్ రెడ్డికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేషనల్ హైవే 42 వద్ద వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై గోపీ

తనకల్లు, రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్):



తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని బిటి క్రాస్, 42 నేషనల్ హైవే వద్ద వాహన తనిఖీలు తనకల్లు ఎస్ఐ గోపి నిర్వహించారు. రహదారిపై ప్రయాణించే వాహనాల పత్రాలు, లైసెన్స్‌లు, బీమా మరియు ఇతర నిబంధనలు పరిశీలించబడినవి. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వాహనదారులపై తగిన చర్యలు తీసుకోబడినవి. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి, రహదారిపై సురక్షితంగా ప్రయాణించవలసిందిగా ఎస్సై గోపి విజ్ఞప్తి చేశారు.

# డివిజనల్ స్థాయి అండర్ పోటీలకు ఎంపికైన సాయి రాకేష్

ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):





ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరిగిన డివిజనల్ స్థాయి అండర్ 14 పోటీలకు ఎంపిక అయినా హై స్కూల్ విద్యార్థులు సాయి రాకేష్ ఎంపిక అవ్వడం జరిగిందని విద్యాసంస్థల కరెస్పాండెంట్ ఎస్ ఆర్ ఆర్ వి బి ఏ నర సింహారాజు పేర్కొన్నారు. సాయి రాకేష్ పాఠశాలలో చదువుతున్న బి. శశిధర్ అండర్ 14 కబడ్డీ కి, ఎం. కార్తీక్ అండర్ 14 విభాగంలో అత్యుత్తమ ప్రతిభను చూపి జిల్లాస్థాయి క్రీడలకు ఎంపిక అయ్యారని నరసింహారాజు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నరసింహారాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని చదువులతో పాటు, క్రీడలలో కూడా విద్యార్థులు తమ ప్రతిభను చూపించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పాఠశాలకు, తల్లితండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. విద్యాసంస్థలు చైర్ పర్సన్ ఎస్ఆర్ఆర్వి సుభద్రాదేవి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## 11 అడుగులకు చేరిన రాళ్లపాడు జలాశయం నీటిమట్టం

లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కే సురేష్ (శుభోదయం న్యూస్ ):



లింగసముద్రం మండలం రాళ్లపాడు జలాశయంలో గత కొన్ని రోజులకు పడుతున్న వర్షాల కారణంగా రాళ్లపాడు జలాశయంలో నీటిమట్టం 11 అడుగులకు చేరింది.

# అమరవీరుల సంస్మరణ దినోత్సవము కార్యక్రమం నిర్వహించిన ఎస్సై శివశంకర్

వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్):




తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవము సందర్భంగా మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులతో డక్కిలి సెంటర్ నందు క్యాండిల్స్ తో ర్యాలీ నిర్వహించారు మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది అమరవీరుల త్యాగాలను గురించి డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రావు విద్యార్థులకు వివరించడం జరిగింది విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేము, వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత, ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు అజరామమం మన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసులే నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నాం వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకిత చేసిన వారందరికి పాదాభివందనం. భరతమాత ముద్దు బిడ్డలందరికీ జోహార్లు, ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కాపలా ఉంటారు, ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ పబ్బాల్ని కూడా పక్కన పెట్టి ప్రజల కోసం జీవించి మరణించేది పోలీసులే అని అందునా ప్రాణాలని ఫణంగా పెట్టి ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత.భవిష్యత్లో పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకురాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ప్రధాన ఉద్దేశం అని సబ్ ఇన్స్పెక్టర్ శివశంకరరావు అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన శాసనసభ్యులు





ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడిలో శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారి చేతుల మీదుగా లింగపాలెం మరియు చింతలపూడి మండలాలకు చెందిన 4 గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను స్థానిక నాయకుల ఆధ్వర్యంలో శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ అందించడం జరిగింది, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బంది లు లేకుండా, ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా డైరెక్ట్గా స్థానిక నాయకుల ఆధ్వర్యంలో మాకు ఈ చెక్కులను అందించడం చాలా సంతోషన్నిచ్చింది అని కూటమి ప్రభుత్వానికి, శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం' సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలోర్యాలీ

ఏలూరు, జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):




చింతలపూడి ఎమ్మెల్యే శ్రీ సొంగ రోషన్ గారు ఆధ్వర్యంలో చింతలపూడి ఎస్సై సతీష్ కుమార్ గారు వారి యొక్క సిబ్బందితో కలిసి పోలీస్ అమరవీరుల ర్యాలీని నిర్వహించారు. చింతలపూడి పట్టణంలో, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమర పోలీసులకు నివాళు లు అర్పిస్తూ, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా ర్యాలీ నిర్వహించినారు.. ఈ ర్యాలీని చింతలపూడి ఎమ్మెల్యే శ్రీ సొంగ రోషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు కింది విషయాలపై అవగాహన కల్పించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం యొక్క పుట్టు పూర్వోత్తరాలను (చారిత్రక నేపథ్యం) గురించి ప్రజలకు వివరించారు. దేశ సరిహద్దులలో, అంతర్గత భద్రతలో పోలీసులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో, నేర నియంత్రణలో మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసులు అందిస్తున్న నిరంతర సేవలను కొనియాడారు. పోలీసులు ప్రజలకు కేవలం చట్టాన్ని అమలు చేసేవారే కాకుండా, ఆపదలో ఆదుకునే మిత్రులు అని తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు

**కరీంనగర్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం మానకొండూరు మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, మెడిసిన్ స్టోర్స్, వ్యాక్సిన్లు నిల్వ చేసే గది, లేబర్ రూమ్, వార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవల గురించి పీహెచ్ సీ వైద్యాధికారి సాయి ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల వివరాలు అడిగారు. నూరు శాతం మందికి వైద్య పరీక్షలు పూర్తిచేయా లని అన్నారు. స్క్రీనింగ్ పూర్తయి ఆరు నెలలు గడిచిన మహిళలకు మరో దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతినెలా ఉచిత మందులు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు ఉంటాయని విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వారి వెంట డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, వైద్యులు సాయి ప్రసాద్, వెంకటేష్,తహసీల్దార్ విజయ్ తదితరులు ఉన్నారు.

## కూలిన కోర్టు ప్రహరీ గోడ బాధితులకు బాసటగా బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



పట్టణ పరిసర ప్రాంతాల్లో గత 3 రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని కోర్టు వద్ద గల కర్మ క్రియల మండపం పక్కన ఉన్నటువంటి చెంబేడు కాలవ వద్ద ఆనుకుని ఉన్న 30 అడుగుల కోర్టు ప్రహరీ గోడ కూలిపోవడం జరిగింది.అక్కడ నివసిస్తున్నటువంటి రెండు ఇల్లు పూర్తిగా ధ్వంసం అవ్వడంతో నిర్వాసితులకు భరోసా కల్పించే దిశగా స్థానిక శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి, ఆయన సతీమణి రిషితా రెడ్డిపై విషయాన్ని చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది.వెంటనే వారు స్పందిస్తూ రెవెన్యూ అధికారులను, సచివాలయ సిబ్బందిని మున్సిపల్ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేసి వారికి తగిన సూచనలు ఇస్తూ వారికి కావాల్సినటువంటి మౌలిక వసతులను కల్పించాలని అదేవిధంగా కూలిపోయినటువంటి ఇళ్లకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఇల్లు కూలిపోయినటువంటి నిర్వాసితులకు దగ్గరలో ఉన్నటువంటి సచివాలయంలో మౌలిక వసతులు కల్పించి వారిని అక్కడికి పంపించి ఆదుకోవాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం.రమేష్ ,బాలు,ఢిల్లీ బాబు, మహేష్, కోరా రాకేష్,సీను, నవీన్, కిషోర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీనియర్ నాయకులు చెన్నూరు వెంకటరమణకు నివాళులర్పించిన తెదేపా నాయకులు

తనకల్లు, రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్):



సత్యసాయి జిల్లా కదిరి నియోజవర్గం తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ లో తెలుగు యువత నాయకుడు చెన్నూరు చిన్న రెడ్డప్ప తండ్రిగారు వెంకటరమణ అప్ప అనారోగ్యముతో ఈరోజు మృతి చెందడం జరిగింది బాలసముద్రం పంచాయతీకి చెందిన తెలుగుదేశం నాయకులు నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుగెడే చంద్ర హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున సింగల్ విండు అధ్యక్షుడు వెంకటరమణ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పులి కంటి నరసింహులు రజక నాయకుడు మీ రాసి వేమనారాయణ వేణుగోపాల్ నాయుడు వాల్మీకి అశోక్ పూజారి కిష్టన్న తెలుగు యువత నాయకుడు మహబూబ్ బాష పోస్ట్ భావన చిన్న రెడ్డి నడపన్న మంజునాథ రమేష్ వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు : ఎంపీడీవో సురేంద్రనాథ్

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



కొద్దిరోజులుగా ఎడ తెరప లేకుండా కురుస్తున్న వర్షాలకు తొట్టంబేడు మండలంలోని లో తట్టు ప్రాంతాలైన పలు గ్రామాలలోని గిరిజన కాలనీలు జలమయ్యాయి.ఇందులో భాగంగా రౌతు సూరమాల గ్రామంలో వీధులు జల మయ్యాయి.తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్ సహాయక చర్యలు చేపట్టారు.ప్రోక్లైన్ల సాయంతో నీటిని దారి మళ్ళించడం జరిగింది. అదేవిధంగా వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి , త్రాగు నీటిని క్లోరినేషన్ చేయాలని అధికారులు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే కార్తీక మాస మహోత్సవములు, చింతలపూడి ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభం....

ఏలూరుజిల్లా, జంగారెడ్డిగూడెం రిపోర్టర్, కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):




గురవాయిగూడెం గ్రామము నందు తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్ధము చుట్టు ప్రక్కల గ్రామముల నుండియే గాక సుదూర ప్రాంతముల నుండి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్య ములూ కలుగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధి కారిణి ర్. వి. చందన తెలియజేశారు. అనంతరం రేపటి నుండి కార్తీక మాసమహోత్సవములు ప్రారంభం శ్రీ స్వామి వారి దేవస్థానం నందు ది.22.10.2025 నుండి ది.20.11. 2025 వరకు కార్తీకమాస మహోత్సవముల సందర్భముగా ది.22.10.02025 ఉదయం గం.09.00 లకు చింతపూడి శాసన సభ్యులు గౌరవ శ్రీ సొంగా రోషన్ కుమార్,చేతుల మీదుగా కార్తీకమాస మహోత్సవములు ప్రారంభించబడునని ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారీ తెలియజేశారు.

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



తుఫాన్ తీవ్రతకు శ్రీకాళ హస్తి నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావం తో, రాబోయే రెండు రోజులలో మన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.?ఈ నేపథ్యంలో, ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, ప్రజల భద్రత కోసం ముందస్తు రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు.ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహాయాన్ని అందించి ఆదుకోవాలని తెలియజేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలకు తరలి వెళ్లాలన్నారు.వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటిని దాటే సాహసం అస్సలు చేయవద్దనీ అన్నారు. దూరంగా సురక్షిత ప్రఎలక్ట్రిక్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దనీ, ఇంట్లోకి నీరు వస్తే వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలన్నారు.తగినంత త్రాగునీరు, మందులు, టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు, పొడి ఆహారం వంటి అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలనీ, ?వర్షంలో లేదా వరద నీటి దగ్గర పిల్లలు ఆడకుండా చూసుకోవాలనీ సూచనలు, సలహాలు ఇచ్చారు.

